ఘనంగా బాబా మహాసమాధి ఉత్సవాలు

ఎల్బీనగర్, అక్టోబర్ 24 : దక్షిణ షిర్డిగా బాసిల్లుతున్న దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీషిర్డిసాయిబాబా దేవాలయంలో బాబా 105వ మహాసమాధి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దసరా పర్వదినం రోజున శ్రీషిర్డి సాయిబాబా వారికి 108 కలశాలతో పవిత్ర నదీ జలాలు, ఆవు పాలతో అష్టోత్తర శత కలశాభిషేకం నిర్వహించారు. 108 బంగారు పుష్పాలతో సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా సంస్థాన్ ట్రస్టు చైర్మన్ గుండ మల్లయ్య, ఉపాధ్యక్షుడు శ్యాంకుమార్, పద్మాకర్ ఆత్రే, ప్రధాన కార్యదర్శి లక్ష్మి దుర్గ, రవికుమార్, శ్యామల రావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు

సచివాలయనగర్‌లోని పద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర దేవస్థానం బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. సుప్రభాత సేవ, తిరువారాధన, సహస్రనామార్చన, సువర్ణ పుష్పార్చన, అర్చనలు జరిగాయి. మూర్తి మంత్ర హోమం, మహాపూర్ణాహుతి, తిలకధారణలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం పుష్పయాగము, దేవతోద్వాసన, ధ్వజపట అవరోహణ, మహా నివేదన, మహారాజ పండిత సత్కారములతో ఉత్సవాలను ముగించారు.

– వనస్థలిపురం, అక్టోబర్ 24

మైనర్ బాలికపై తండ్రి లైంగిక దాడి

బడంగ్‌పేట, అక్టోబర్ 24 : మైనర్ బాలికపై కన్న తండ్రి లైంగిక దాడికి పాల్పడిన సంఘటన మీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. జరిగిన సంఘటనను మైనర్ బాలిక తల్లితో చెప్పడంతో తల్లి మీర్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిసింది.

మన్సూరాబాద్‌లోని పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకునేందుకు బారులుతీరిన భక్తులు

కొత్తపేట ప్రసన్న మహంకాళి దేవాలయంలో శమి పూజలో ప్రజలు

చెడుపై మంచి విజయమే విజయదశమి

శమి పూజలు.. ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఎల్బీనగర్/మన్సూరాబాద్, అక్టోబర్ 24 : ఎల్బీనగర్ నియోజకవర్గంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి విజయమే విజయదశమి అని పలువురు పేర్కొన్నారు. అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మోహన్‌నగర్ చిత్తారమ్మ దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వరి దేవీ అలంకారంలో అమ్మవారు ప్రత్యేక పూజలు అందుకున్నారు. సాయంత్రం ఆలయంలో శమి పూజ నిర్వహించారు. అదే విధంగా కొత్తపేటలోని ప్రసన్న మహంకాళి దేవాలయంలో దసరాను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వజీర్ ప్రకాశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. నాగోలు చండీ శాక్తా మండల్ ఆధ్వర్యంలో మహాంకాళి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద ప్రత్యేక పూజలు కోటా శ్రీదేవీ, బాలకృష్ణా శర్మ పంతులు ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఉత్సవాలు నిర్వహించారు. దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో ప్రాంగణంలోనూ దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండ మల్లయ్య, ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

❖ మన్సూరాబాద్ డివిజన్ పరిధి సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని పోచమ్మ దేవాలయం, నాగోల్ డివిజన్ పరిధి శ్రీసాయి నగర్‌కాలనీలోని శ్రీదుర్గాదేవి దేవాలయాలకు భక్తులు పోటెత్తారు. ఉదయాన్నే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆయా ఆలయాల వద్ద నిర్వహించిన రావణ దహనం కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి తిలకించారు. షమి పూజ అనంతరం ప్రజలు అలయ్ బలయ్ తీసుకుని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ, మన్సూరాబాద్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జక్కిడి రఘు వీర్‌రెడ్డి, ఆయా ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు.

దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా దేవాలయంలో జరిగిన శమి పూజ



సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని పోచమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

నాగోల్‌లో అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త దంపతులు

చిత్తారమ్మ మాత

ట్రిపుల్ ఐటీ ఫస్టియర్ ఫలితాల్లో విద్యార్థిని ప్రభంజనం

రమ్యశ్రీ

హయత్‌నగర్, అక్టోబర్ 24 : బాసర ట్రిపుల్ ఐటీ, ఫస్టియర్ ఫలితాల్లో హయత్‌నగర్‌కు చెందిన విద్యార్థిని రొయ్య రమ్యశ్రీ 10/10 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించింది. ట్రిపుల్ ఐటీ ఫస్టియర్‌లో కళాశాలకు చెందిన 1800 విద్యార్థులకు గాను రమ్యశ్రీ అన్ని సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత పొందింది. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని సత్యనారాయణ కాలనీకి చెందిన రొయ్య రేణుక, భాస్కర్ దంపతుల ఏకైక కుమార్తె రమ్యశ్రీ, హయత్‌నగర్‌లోని జడ్పీహెచ్ఎస్‌లో పదో తరగతి పూర్తి చేసి ట్రిపుల్ ఐటీ, బాసరలో సీటు సాధించింది. ట్రిపుల్ ఐటీ, మొదటి సంవత్సరంలో రమ్యశ్రీ మళ్లీ వందశాతం మార్కులు సాధించడం విశేషం. ఈ సందర్భంగా విద్యార్థిని రమ్యశ్రీ మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్‌లో ఉత్తీర్ణత సాధించి సివిల్స్‌లో ర్యాంకు పొందడమే తన ఏకైక లక్ష్యమన్నారు. ఐఏఎస్ సాధించి పేద ప్రజలకు సేవలందించడమే తన ప్రధాన ధ్యేయమని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పట్టుదలతో, ప్రణాళికాబద్ధంగా చదివి తన లక్ష్యాన్ని సాధించుకోవాలని, పట్టుదల, కృషితో దేశస్థాయిలో సివిల్స్ సాధించడమే తన గోల్‌గా పెట్టుకున్నానని ఆమె తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

రామంతాపూర్ నెహ్రూనగర్ బద్ది పోచమ్మ దేవాలయం వద్ద దినసరి కూలీగా పనిచేస్తున్న ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు. అంతకు ముందు అతని భార్య చనిపోయింది. ఇద్దరు ఆడ పిల్లలు అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న బీఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు, బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి వారి కుటుంబానికి రూ.10 వేల నగదును మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావు ద్వారా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి కూతు రు బండారు లక్ష్మారెడ్డికి కృతజ్ఞలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంజుల, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

– రామంతాపూర్, అక్టోబర్ 24